

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,27 జులై 2025

8 పేజీలు


## స్వచ్ఛత ప్రతిఒక్కరి జీవన విధానంలో

# ఒక భాగం కావాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి
- రాజమహేంద్రవరానికి ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్ అవార్డు రావడం గర్వకారణం
- ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- ఆరోగ్యకర రాజమహేంద్రవరం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవన విధానం భాగంకావాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి పిలుపు ఇచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక శ్రీ వెంకటేశ్వరఆనంకళాకంద్రం వేదికగా నగరానికి ప్రతిష్టాత్మక 'ప్రామిసింగ్ స్వచ్ఛ్ షహర్ అవార్డు' వరించడంతో ఉత్తమ కార్మికులు అధికారుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు ముఖ్య అతిథిగా పాల్గొనగా తొలుత జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.. 2024-25 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో రాజమహేంద్రవరం పారిశుధ్య నిర్వహణ విషయంలోఅత్యుత్తమపనితీరు కనబరచడం సంతోషదాయకమన్నారు. దీనికి కారణమైన పారిశుధ్య కార్మికులకు అభినందనలు తెలియజేశారు. పశ్చిమ దేశాలు గమనించినట్లయితే రోడ్లు, డ్రెయిన్లు ఎంతో పరిశుభ్రంగా ఉంటాయని, కానీ ఇక్కడ రోడ్లపైన చెత్త, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నిత్యం దర్శనమిస్తుంటా యన్నారు. ఒక బాధ్యతగల పౌరుడిగా రోడ్లపైన, కాలువలలో చెత్త వేయకపోవడం పారిశుద్ధ్య కార్మికులకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని కలెక్టర్ అన్నారు. అలాగే భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు ఎక్కడికి అక్కడే వదిలేయకుండా..నగర పాలక సంస్థ నిర్దేశించిన ప్రదేశంలో పడవేయడం ద్వారా ఆ ప్రాంతంలో పారిశుద్యాన్ని మెరుగు పరచుకోవచ్చన్నారు. నగరంలో ఫౌంటెన్ల నిర్మాణం వెనుక కూడా ఒక కారణం ఉందని. ఈ ఫౌంటెన్లు వెదజల్లే నీరు వలన దుమ్మును తగ్గించడంద్వారా రహదారులను డస్ట్ ఫ్రీగా ఉంచేందుకు

- తరువాయి 2లో..

## కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి

# సాకారమవుతుంది

– మంత్రి బీసీ జనార్ధన రెడ్డి, ఎమ్మెల్యే బండారు వ్యాఖ్య
– అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే





**రావులపాలెం,మేజర్‌న్యూస్:** వైసిపి ఐదేళ్ల విధ్వంసాన్ని కూటమి పాలన సరిచేసి రాష్ట్రాభివృద్ధిని సాకారం చేస్తుందని రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు అన్నారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంమండలం గోపాలపురంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి బీసీజనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రికి ఎమ్మెల్యే బండారు ఆత్మీయ స్వాగతం పలికారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గోపాలపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం,శంకుస్థాపన నిర్వహించారు. గోపాలపురం సిద్ధార్థ నగర్‌లో గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీలను ప్రారంభించారు. అనంతరం స్థానిక యాళ్లవారి వీధిలో సంతమార్కెట్ వద్ద గ్రామపంచాయతీ నిధులురూ.60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలపురం లాకుల వద్ద రూ.1.70 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించ తలపెట్టిన ఆర్‌అండ్‌బి రహదారి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక గౌడ కమ్యూనిటీ హాలు వద్ద సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారుతో

- తరువాయి 2లో..

## ప్రజాదర్బార్‌లో

# ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రజల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు హాజరై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తమ సమస్యల పరిష్కరించమని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులకు సమస్య తెలిపి సత్వరమే సక్రమ పరిష్కారంఇవ్వాలనిఆదేశించారు. ముఖ్యంగా మల్లేపల్లిలో తురాయి చెట్టు వద్ద నుంచి వేలిది వారి కాలవ వరకు రోడ్డు అద్వాన

- తరువాయి 2లో..

## ఆర్టీసీ సేవలలో ప్రజా సంతృప్తి

# గుర్తించాల్సిన అవసరం ఉంది

– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి సుపరిపాలన అందించే దిశగా ప్రజా సంతృప్తి స్థాయిలను నిత్యం ఐవిఆర్ఎస్ ద్వారా పరిశీలిస్తోందని ఆ దిశగా ఆర్టీసీ సేవలలో ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాలోని నాలుగు డిపోల మేనేజర్లతో సమావేశం నిర్వహించి(పబ్లిక్ పాజిటివ్ పెర్సెప్షన్) ప్రజా సంతృప్తి స్థాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణి కుల సౌకర్యార్థం బస్టాండ్ లో బస్సుల రాకపోకల సమయాల పట్టికలను ప్రదర్శించాలని, ప్రయాణికులకు మరుగుదొడ్లు వసతులు పరిపూర్ణంగా కల్పించాలని, ఆర్వో త్రాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని, సమాచార కేంద్రం వద్ద బస్సుల రాకపోకలు రిజర్వేషన్ టిక్కెట్లు బుకింగ్ తదితర పూర్తి సమాచారం ప్రయాణికులకు అం దించాలన్నారు. ప్రయాణి కులకు ఎటువంటిఅసౌకర్యం కలుగకుండా అన్ని దశల యందు సేవలను సక్రమంగా



అందించాలనిలేనిపక్షంలో ఐవీఆర్ఎస్ ప్రతిస్పందనల ద్వారా నెగిటివ్ ఫీడ్బ్యాక్ ప్రభుత్వానికి వెళుతుందని ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్ర మిస్తుందని అటువంటి పరిస్థితులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా సేవలుఅందించాలని సూచించారు. ముఖ్యమంత్రి సమక్షంలో అధికారులు ప్రభుత్వ సేవల పట్ల ప్రజాసంతృప్తి స్థాయిలను కొలమానంగా తీసుకుని వారంవారం సమీక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు.ప్రయాణికుల సుఖవంత

- తరువాయి 2లో..

## కూటమి పాలనలోనే

# రాష్ట్రాభివృద్ధి సాకారం

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైసిపి ఐదేళ్ల విధ్వంసాన్ని సరిచేసి రాష్ట్రాభివృద్ధిని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 35వ డివిజన్ నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఏ ఇంటికి వెళ్లినా, ఏ గడప తట్టినా తల్లుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని, గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, పరదాల చాటున దాక్కునేది పాలనకాదని,ప్రజల్లోకి వచి ప్రజల సమస్యలను పరిష్కరించి వారిఅభివృద్ధికి తోడ్పాటు అందించేదే నిజమైన పాలనని ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

## వెలిచింతలగూడెం గ్రామాన్ని సందర్శించిన కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం తీవ్రమైన గాలులతో గోపాలపురం మండలం వెలిచింతలగూడెం గ్రామంలో సంభవించిన పరిస్థితులను ప్రత్యక్షంగా సమీక్షించేందుకు కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత శనివారం గ్రామంలో పర్యటన నిర్వహించారు. అనుకోని వాతావరణ విపత్తు పరిస్థితులు సమయంలో ఒక ఇల్లు పూర్తిగా ధ్వంసమైందని, ఏడు గృహాలకి తీవ్ర నష్టం, 13 గృహాలకు పరిమితంగా దెబ్బతిన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా దాదాపు 20కు పైగా చెట్లు, 3విద్యుత్ స్తంభాలు కూలిపోయాయన్నారు. వీటివల్ల రాకపోకలు మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందనీ, వాటిని తక్షణ మరమ్మత్తులు కోసం తీసుకున్న చర్యలలో భాగంగా రెండు ఫేసులలో ఒకటి ఇప్పటికే పునరుద్ధరించగా, మిగిలినదిఈసాయంత్రం నాటికి పునరుద్ధరిస్తామని అధికారులు ఆర్డీవో కు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి మానవ లేదా పశు ప్రాణ నష్టం జరగలేదనీ ఆర్డీవో రాణి సుస్మిత తెలియ చేశారు. గ్రామ ప్రజల తాత్కాలిక నివాస అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ మరియు పాఠశాలను ఆశ్రయ కేంద్రాలుగా ఏర్పాటు చేశామని ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. అవసరమైన భోజనం మరియు రేషన్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. హౌసింగ్‌శాఖ సహాయ ఇంజనీర్ ద్వారా గృహాలకు జరిగిన నష్టం అంచనా వేస్తుండగా, పంచాయితీశాఖ పారిశుధ్య పనులను చేపట్టినట్లు తెలిపారు. వైద్య విభాగం తరపున నలుగురు సభ్యులతో కూడిన వైద్యబృందం అత్యవసర సేవలను అందించేందుకు గ్రామంలో సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఆమేరకు క్షేత్ర స్థాయి అధికారులకు, సిబ్బందికి తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశామన్నారు. ప్రజల ప్రాణ భద్రత, మౌలిక వసతుల పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

# భక్త సంద్రంగా మారిన చాతుర్మాస్య ప్రాంగణం



కాకినాడ, మేజర్ న్యూస్ : భాగ్యనగరంలో ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ నిర్వహిస్తున్న 30వ చాతుర్మాస్య దీక్ష ప్రాంగణం భక్తులతో జనసంద్రంగా మారింది. ముఖ్యంగా మఠాధికారి సుధాపండితులు జయతీర్థఆచార్ పగడాల బృందం స్వీయ పర్యవేక్షణలో చేసిన ఏర్పాట్లు పట్ల భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం స్వామీజీకి పాదపూజ చేయడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు ఉత్తరాది రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో చేరుకున్నారని కాకినాడ మధ్వసభ యువజన విభాగ కమిటీ అధ్యక్షులు మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. భక్తులను స్వామీజీ ఆశీర్వదిస్తూ కుశల ప్రశ్నలతో ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఆధ్యాత్మిక విశేషాలను అడిగి తెలుసుకుంటూ ఫల మంత్రాక్షతలను ఇస్తున్నారని వివరించారు. అనంతరం భక్తులకు ముద్ర ధారణ కార్యక్రమాన్ని స్వామీజీ చేశారు. సుమారు 70 సంవత్సరాలు తర్వాత భాగ్యనగరంలో జరుగుతున్న అపూర్వ ఆధ్యాత్మిక పండుగ వాతావరణంగా చాతుర్మాస్య పూజా కార్యక్రమాన్ని మద్వేష్ అభివర్ణించారు. ప్రతిరోజు సాయంత్రం సుధా పండితుల ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు స్వామీజీచే ఆధ్యాత్మిక భాషణ వైభవంగా జరుగుతోందని మద్వేష్ చెప్పారు. 52 రోజులపాటు జరిగే ఈ చాతుర్మాస్య వైభవంలో అందరూ పాల్గొని శ్రీమద్వాచార్య మూల మహాసంస్థానఉత్తరాది మఠంలో జరిగే శ్రీ మూల రామ దిగ్విజయరామ సంస్థాన పూజ తో పాటు సువర్ణ ఊంజల సేవలో అందరూ పాల్గొని దర్శించుకోవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వచ్చిన భక్తులందరికీ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా వసతి సదుపా యాలను కల్పించడం గొప్ప విషయమని, తీర్థప్రసాదాలను వేలాదిమందికి ప్రతి నిత్యం ఏ విధమైన అసౌకర్యం కలుగని రీతిలో అందిస్తున్నారని మద్వేష్ చెప్పారు. సుమారు వందమందికి పైగా సుధా పండితుల కనుసన్నలలో ఏర్పాట్లు అద్భుతంగా చేయడం భక్తుల అదృష్టంగా భావిస్తున్నామని బెంగళూ రుకు చెందిన పాలూర్ శ్రీనివాసమూర్తి అన్నారు. ఉత్తరాది మఠ సంస్థాన పూజలో సువర్ణ పీఠముపై శ్రీ మూలరామ దిగ్విజయరామతో పాటు 28 అపూర్వ విగ్రహాలకు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ పూజ చేస్తున్న దృశ్యం తిలకించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఆదిత్య బిర్లా కంపెనీ ప్రతినిధి సూర్యనారాయణ (సూరి) అన్నారు. ఈ వేడుకలలో బెంగళూరు జయతీర్థ విద్యాపీఠ కులపతి సుధా పండితులు రంగాచార్ గుత్తల్ దంపతులు; ముంబై శ్రీ సత్యధ్యాన విద్యాపీఠం కులపతి సుధా పండితులు మాహులి విద్యా సింహాచార్, ప్రజ్ఞా దేవి మాహులి; సుధా పండితులు గుత్తల్ విద్యాధీశాచార్; సుధా పండితులు కట్టి సత్యధ్యానాచార్; మఠ దివాన్ సుధా పండితులు శశి ఆచార్; సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్; జయతీర్థ ఆచార్ పగడాల; పద్మనాభాచార్ ప్రభృతులను కలిసి ప్రణామాలను అర్పించుకోవడం జరిగిందని మద్వేష్ చెప్పారు.

# కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుంది

మొదటిపేజీ తరువాయి

కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఆతరువాత జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కూటమి పాలనలో ఏ ఇంటికి వెళ్లినా, ఏగడప తట్టినా తల్లుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, కనీసం గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు కూడా వేయించలేదని దుయ్యబట్టారు. రోడ్లపై గుంతలను సైతం పూడ్చలేదని విమర్శించారు. కొత్తపేట నియోజక వర్గానికి అనుభవజ్ఞుడైన మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు స్థానిక ప్రజలను అభినందిస్తున్నానన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గోపాలపురంలోనే రూ. 5కోట్ల నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. తరువాత ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని బటన్లు నొక్కేది పాలన కాదని, పరదాల చాటున దాక్కునేది పాలన కాదని, ప్రజల్లోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించేదే నిజమైన పాలనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. 2014- 19 మధ్య మన ప్రభుత్వంలో జరిగిన రహదారులు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు తప్ప వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు. మరలామన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనేఈఅభివృద్ధి పనులన్నీ జరుగుతున్నాయన్నారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. గోపాలపురంలోనే అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. తనకు తన స్వగ్రామం వాడపాలెం ఎంతో గోపాలపురం కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. ఆ మాటకొస్తే నియోజకవర్గంలోని ప్రతి గ్రామం వాడపాలెంతో సమానమని వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి రెండు పరుగులు పెడుతున్నాయని వ్యాఖ్యానించారు. అనంతరం పొదగట్లపల్లి లక్ష్మీపేట లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.45 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవకార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్వచ్ఛత ప్రతిఒక్కరి జీవన విధానంలో ఒక భాగం కావాలి

మొదటిపేజీ తరువాయి

దోహదపడతాయన్నారు. మరోవైపు రానున్న పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం లక్షలాది మంది భక్తులకు ఆతిథ్యం ఇవ్వనుందని..ఇటువంటి తరుణంలో స్వచ్ఛ రాజమహేంద్రవరాన్ని నిర్మించుకోవలసిన ఆవశ్యకత,బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందన్నారు. అలాగేప్లాస్టిక్‌వాడకాన్ని తగ్గించుకో వడం ద్వారా మనం కలలు కన్న రాజమహేంద్రవరాన్ని నిర్మించుకోగలమన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. వాజ్ పేయి హయాంలో కర్మచారి కార్మికుల చేత మలమూత్రాలు ఎత్తించకూడదని చట్టం చేశారని గుర్తు చేశారు. మరలా ప్రధానిగా మోదీ బాధ్యతలు తీసుకున్న తర్వాత దేశం స్వచ్ఛ భారత్ దిశగా ముందుకు పయనిస్తోందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల పాదాలను ప్రధాని మోదీ కడిగిన తర్వాత పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రజల ఆలోచన విధానం పూర్తిగా మారిపోయిందని ఎమ్మెల్సీ అన్నారు. ప్రస్తుతం మన దేశం జపాన్ కన్నా ఆర్థికంగా మిన్నగా ఉన్నప్పటికీ.. పారిశుద్ధ్యంలో మాత్రం వెనకబడి ఉన్నామని పేర్కొన్నారు. కనుక ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమాలలో వ్యక్తిగతంగా భాగస్వామ్యం పంచుకుంటేనే అటు దేశం, ఇటు నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ యానాపు యేసు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు , అడిషినల్ కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకట రమణ, సెక్రటరీ శైలజ వల్లి, ఎంహెచ్ఓ వి. వినూత్న, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజాదర్బార్‌లో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

పరిస్థితుల్లో ఉండడంతో తక్షణమే రోడ్డు వేయించాలని మల్లేపల్లి రైతులతో కలిసి జనసేన జిల్లా కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయగా ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజా దర్బార్లో తెలియచేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా వంటి ప్రజా అవసరాలపై ప్రజా దర్బార్లోతన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంమారిశెట్టిభద్రం,కొత్త కొండ బాబు, గోకాడ రాంబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ ఛైర్మన్ గల్లా రామచంద్ర రావు, కాళ్ల వెంకటేష్, నాగం వెంకటపతి, ఆయిల్ స్వామి, బిట్ర ప్రభాకర్ రావు, రామకుర్తి నాగేశ్వరరావు, నంద్యాల గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలలో ప్రజా సంతృప్తి గుర్తించాల్సిన అవసరం ఉంది

మొదటిపేజీ తరువాయి

మైన ప్రయాణానికి భద్రత కొరకు నిబంధనల మేరకు బస్సులు కండిషన్ను చెక్ చేస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయాలన్నారు. తరచుగా ప్రమాదాలు సంభవించు ప్రాంతాలను వివిధ రకాల పరిస్థితులను తెలుసుకొని అభివృద్ధి గోల్స్ సాధించేందుకు ఇండికేటర్స్‌ను రూపొందించి అమలు చేయాలన్నారు. డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు కోరిన అవసరాలకు స్పందించేలా చర్యలు తీసు కోవాలన్నారు ప్రయాణికుల సంరక్షణ దృష్ట్యా డ్రైవర్లకు నిర్దేశిత కాలవ్యవధులలో హెల్త్ చెకప్ లు నిర్వహించి సుఖవంతమైన ప్రయాణా నికి మార్గం సుగమం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు అమలా పురం సి హెచ్.ఎస్.ఎన్.మూర్తి, రామచంద్రపురం పి. భాస్కరరావు, రావులపాలెం దానమ్మ, అసిస్టెంట్ మేనేజర్లు జి.ఆర్.ఎల్.దేవి, ప్రతిమ కుమారి, నారాయణ, అప్పారావు, వరహాల బాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాకారం

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు నిరూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వరరావు,గోపిశెట్టి బూరయ్య, మండపాటి ఉదయ భాస్కర్ రాజు,గుజ్జు దుర్గ లక్ష్మణరావు, మద్దూరి బాలకృష్ణ, నాదెళ్ల నరసింహారావు, మనోహర్ గుప్తా, చెన్నంశెట్టి గోవిందరాజులు,మానం వీరవెంకట శ్రీనివాసరావు, చిరంజీవి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెటల్ క్వారీపై చర్యలకు ‘ఎన్.సి.ఎస్.టి’ ఆదేశాలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం నర్సాపురం మెటల్ క్వారీపై చర్యలకు ఎన్.సి.ఎస్.టి నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు నోటీసు ఇచ్చారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శనివారం విలేకరులకు తెలిపారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా దీనిపై రంపచోడవరం సబ్ కలెక్టర్ పట్టించుకోలేదన్నారు. సబ్ కలెక్టర్ నిర్లక్ష్యంతో ఏజెన్సీ చట్టాలు నీరుగారి పోతున్నాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆరోపణలు చేసింది. రంపచోడవరం మండలం నరసాపురం లోని మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవాలని పలుదపాలుగా ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపో వడంతో జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ కు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ ఫిర్యాదు ఆధారంగా మెటల్ క్వారీపై సమగ్ర విచారణ జరిపి 30 రోజుల్లో నివేదిక అందజేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ నోటీసు జారీ చేసింది. మెటల్ క్వారీపై ముందుగా గ్రామస్తులు ఐటిడీఏ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసి రెండు నెలలు గడిచిందని, అనంతరం అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నరసాపురం గ్రామస్తులు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘాన్ని ఆశ్రయించి అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకునేలా అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారన్నారు. సంఘం ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్‌కు 30/06/2025న ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ తర్వాత రంపచోడవరం ఏడి మైనింగ్ ని సంయుక్త దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందని, కానీ పిఓ స్పందించినప్పటికీ సబ్ కలెక్టర్, ఏ డి మైనింగ్ దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అనంతరం గత సోమవారం మళ్లీ గ్రీవెన్స్ లో నర్సాపురం గ్రామస్తులతో కలిసి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పి ఓ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే పి ఓ, సబ్ కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోవాలని ఇదివరకే చెప్పి ఉన్నానని తెలపగా గ్రామస్తులు, ఆదివాసి నాయకులు సబ్ కలెక్టర్, ఏడి మైనింగ్ రాలేదని వీఆర్వో ఆర్ఐలు వచ్చి ఏదో మాయమాటలు చెప్పి వెళ్లిపోయారని, పిఓ దానిపై స్పందించి వీఆర్వోకి మెమో జారీ చేయాలని తెలిపి ఉన్నారని ఆయన తెలియజేశారు. ఫిర్యాదు చేసిన రోజు తమ ముందే సబ్ కలెక్టర్‌కు పిఓ ఫోన్ చేసి నరసాపురం మెటల్ క్వారిపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని, అక్రమంగా నడుస్తున్నట్లయితే మూసివేయాలని ఆదేశించారు కానీ ఇప్పటివరకు సబ్ కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రత్యక్షంగా లిఖితపూర్వకంగా ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ మరోపక్క ఐటీడీఏ పీవో దర్యాప్తు జరపాలని ఆదేశించినప్పటికీ సబ్ కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అర్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలోనే కాదని, సబ్ కలెక్టర్ ఏజెన్సీ చట్టాల అమలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అర్జీలు ఇవ్వటానికి వస్తే అనేకమార్లు దగ్గరకు రానివ్వకుండా దూరంగానే ఆగిపోవాలని చెప్పినట్లు కొంతమంది ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని, అందులో ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యకర్త ఉన్నారని ఆయన తెలియజేశారు. ఆదివాసీలు ఏమి అంటరాని వారు కారని ఒకవేళ మీరు అలా భావిస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయటానికి మీరు అర్హులు కారని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ చర్యలను విమర్శించారు. ఒక ఐఏఎస్ అధికారి అయ్యుండి ఈ రకమైన ప్రవర్తన కలిగి ఉండటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ విషయం ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి సబ్ కలెక్టర్‌పై విచారణకు ఆదేశించాలని, లేకుంటే సబ్ కలెక్టర్ పై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన ప్రభుత్వానికి తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం ఆదివాసుల రక్షక భూభాగమని, ఇక్కడ ఆదివాసీలకు ప్రత్యేకమైన చట్టాలు ఉంటాయని వాటిని తెలుసుకొని ఈ ప్రాంతంలో పనిచేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ ఆక్రమాలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఆదివాసి కార్యకర్తలు ఏజెన్సీ చట్టాల గురించి తెలియపరుస్తూ ఉంటే చట్టాల గురించి మాకే చెప్తారా? అంటూ సబ్ కలెక్టర్ హేళన చేయడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

నరసాపురం మెటల్ క్వారీపై సమగ్ర విచారణ జరిపి అక్రమంగా కొనసాగుతున్న మెటల్ క్వారీని మూసివేయాలని ఆయన అధికారులను కోరారు. అధికారులు నిర్లక్ష్యమే ఏజెన్సీలో ఆదివాసుల పాలిట శాపంగా మారుతుందని ఆదివాసులు అర్జీలు పెట్టి అలసిపోతున్నారు తప్ప అర్జీదారులకు సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఏజెన్సీ చట్టాలు అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సబ్ కలెక్టర్ నిర్లక్ష్యంపై తమ సంఘం దశల వారి ఉద్యమాన్ని కొనసాగిస్తుందని ఆయన తెలియజేశారు.

# పేదరిక నిర్మూలనకు బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి

**– స్పెషల్ అధికారి అంబేద్కర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పేదరికి నిర్మూలనకు ప్రతి ఒక్కరు బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి సహకరి ంచాలని మండల స్పెషల్ అధికారి డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి సచివాల యంలో గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.పి ఫోర్ సర్వేలో మండ లానికి చెంది 4304 బంగారు కుటుంబాలు ఉండగారాజ వొమ్మంగి రెండు సచివాలయాలకు438 బంగారు కుటుంబాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. పేదరిక నిర్మూలనేలక్ష్యంగా బంగారు కుటుంబాలను కొందరు దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిందని, పేదల ఆర్థిక అభివృద్ధికి పి ఫోర్ సర్వే చేపట్టిందని గ్రామ సర్పంచ్ రమణి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పీ ఫోర్ సర్వే వేగవంతంగా చేయాలని ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, తహసిల్దార్ సత్యానారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# మార్గదర్శకులను ఎంపిక చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆర్థిక అసమానతలను తొలగించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు బంగారు కుటుం బాల సంఖ్యకు అనుగుణంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో పీ4, స్వర్ణ ఆంధ్ర–2047 విజన్ ప్లాన్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహిం చారు. అదేవిధంగా క్షేత్రస్థాయి అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటుచేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున ఉన్న కుటుంబాలను పైకి తీసుకురావడం పీ4 ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యం నెరవేరే దిశగా జిల్లాలోని బంగారు కుటుంబాల సంఖ్యాకు అనుగుణంగా మార్గదర్శక ులను ఎంపిక చేయాలన్నారు. జిల్లా కలెక్టర్‌గా తాను ఐదు బంగారు కుటుంబాలను స్వీకరించడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో పీ4 కార్యక్రమం కింద కాకినాడ జిల్లా లో 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తిం చడం జరిగిందని వచ్చేనెల రెండో వారం నాటికి 80 వేల బంగారు కుటుంబాలు దత్తత తీసుకునే ప్రక్రియ పూర్తిచేసే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సచివా లయం స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి ఉద్యోగితో పాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఆయా శాఖల శాఖల పరిధిలోని సంపన్నులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార ఇతర సంస్థల ప్రతినిధులకు పీ4పై అవగాహన కల్పించి బంగారు కుటుంబాలను దత్తతు తీసుకు నేలా ప్రోత్సహించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర–2047 విజన్ ప్లాన్ కు సంబంధించి జిల్లా యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా ప్రతి నెల ఇండికేటర్స్ వారిగా ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో జె.వెంకట రావు, జిల్లా ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులుపాల్గొన్నారు.

## 29న కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో పీ4 సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి4కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాకినాడ నగర పాలకసంస్థ అదనపు కమీషనర్ కే.టి. సుధాకర్ తెలిపారు. కాకినాడ నగరంలో గుర్తించిన బంగారు కుటుంబాలు దత్తత తీసుకునే ప్రక్రియలో భాగంగా ఈనెల29వ తేదీ మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటి కార్యాలయం సమావేశంహాల్లో మార్గదర్శకులను ఎంపిక చేసే కార్యక్రమం నిర్వహించడంజరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు హాజరౌతారన్నారు. కావున కాకినాడ నగరంలో ఉన్న వివిధ వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఎంజివోలు, చారిటీతో సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులు పాల్గొని పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులై బంగారు కుటుంబాలను మార్గదర్శకులుగా మ్యాపింగ్ కాగలరని అదనపు కమీషనర్ కే.టి. సుధాకర్ పేర్కొన్నారు.

## జిజిహెచ్ క్యాన్సర్ రోగుల సేవల్లో బాలాజీ ట్రస్ట్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ ఆరోగ్య సమస్యకు మందులతోపాటు మానసిక ప్రశాంతత ఎంతైనా అవసరమని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం కాకినాడ జిజిహెచ్ క్యాన్సర్ వార్డులో రోగులకు బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గునిపే బాలాజీ, ఆయన సతీమణి స్టాఫ్ నర్స్ చారిటబుల్ ట్రస్టి పొట్లకాయల హేమలత ఆధ్వర్యంలో సుమారు 100 మంది రోగులకు పండ్లు, బ్రేడ్స్, పానీయలు పంపిణి చేశారు. అదేవిదంగా మొక్కలు పంపిణీ చేశారు. మరిన్ని సామాజిక సేవలు చెయడానికి బాలాజీ ట్రస్ సేవలో ముందుకు పయనించాలని కాకినాడ కంజుమర్ కోర్ట్స్ మెంబర్ చెక్క సుశీ, చాగంటి నాగేశ్వరావు, అడ్వాకెట్ ఆమోస్సు, శ్రీను బాబు, ఆదిత్య కుమార్, జనవళి వృద్ధాశ్రమం అధినేత మందపల్లి శ్యామ్, పోతురాజు రాజీ, అడ్వాకేట్స్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఏక గావక్ష విధానం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఏక గావక్ష విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మద్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు, రాంప్ ప్రోగ్రామ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్... పరిశ్రమలు, ఫ్యాక్టరీస్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, ఏడీ ఎస్.విజయ్ కుమార్, రవాణా శాఖా అధికారి జీవి.శివారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణమూర్తి, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, సాంఘిక సంక్షేమం, కమర్షియల్ టాక్స్ ఇతర శాఖల శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది అరుణ్ సందీప్, రాజేష్ కుమార్, సురేష్ కుమార్ మరియు వివిధ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్కిల్ మైండ్స్ కార్యక్రమం

**- యువత నైపుణ్యవంతులుగా మారాలి**

**- డాక్టర్ బి ఈవిల్ నాయుడు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో స్కిల్ మైండ్స్ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్కిల్ మైండ్స్ కార్యక్రమం జరిగింది. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీసే దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో చెప్పే పాఠాలకు భిన్నంగా ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాన్ని సాధించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు బహుముఖ ప్రజ్ఞాశాలులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల పూర్వ విద్యార్థి మరియు జన్సర్ టెక్నాలజీస్ కన్సల్టెంట్ కే సాయి సునీల్ మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులుగా తయారయ్యేందుకు ఆదిత్య డిగ్రీ కళాశాల మంచి వేదిక అని అన్నారు. ఇండస్ట్రీలో మారుతున్న టెక్నాలజీ మరియు సాఫ్ట్వేర్ అంశాలను వివరించారు. కృత్రిమ మేధ ప్రాధాన్యత మరియు విద్యార్థులు ఇంటర్వ్యూలను ఏ విధంగా ఎదుర్కొని విజయం సాధించాలో వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఐటీ మేనేజర్ ఆర్ కార్తీక్ , కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సి.ఎస్.సి ఇండియాతో ఒప్పందం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు సి.ఎస్.సి. ఇండియా తో అవగాహన ఒప్పందం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో దర్పణ్–నీతి ఆయోగ్ గుర్తింపు పొందిన కౌన్సిల్ ఫర్ స్కిల్స్ & కాంపిటెన్సీస్, విశాఖపట్నం మధ్య పరస్పర పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవగాహన ఒప్పందం జరిగిందని కళాశాల చైర్మన్ డా౹౹ఎం పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ స్కిల్స్ & కాంపిటెన్సీస్ సలహాదారు శ్రీ వై.రామ్మోహన్ రావు ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా? జి.నరేష్ అవగాహన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ వై.రామ్మోహన్ రావు మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, 3డీ ప్రింటింగ్, డేటా ఇంజనీరింగ్, రోబోటిక్స్, ఆఫీసు ఆటోమేషన్, వర్చువల్ రియాలిటీ, అగ్మెంటెడ్ రియాల్టీ తదితర అంశాలపై అవగాహనలో భాగంగా శిక్షణ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వాధ్వాని ఫౌండేషన్ ద్వారా 21 వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను, పారిశ్రామిక, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.నరేష్, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల సౌకర్యాలను వినియోగించుకుని, భావి భారత పౌరులుగా ఎదగాలని, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి.హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరెక్టర్–అకడమిక్స్ డా. కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా. జి.నరేష్, సి.ఎస్.ఇ. విభాగాధికారిణి డా. డి.వి.మంజుల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాల్మీకి తెగను కించ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- వాల్మీకి మండల కమిటీ అధ్యక్షులు వజ్రపు అప్పారావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గౌరవ ప్రధమైన పదవి బాధ్యతలను నిర్వహించిన విశ్రాంతి ఉద్యోగి టి బాబురావు నాయుడు ఉనికి కోల్పోతున్న ఆదివాసిలనే పుస్తకం రాసి అనాది కాలం నుండి ఏజెన్సీ లో అన్నదమ్ముల వలే కలిసి మెలిసి జీవిస్తున్న గిరిజన తెగల మధ్య విద్వేషాలు, ఈర్ష భావాలు కలిగించడం తగదని మండల వాల్మీకి కమిటీ అధ్యక్షులు వజ్రపు అప్పారావు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో 34 గిరిజన తెగలు ఉండగా కేవలం నాలుగు తెగలను మాత్రమే ఆ పుస్తకంలో ప్రస్తావించడం విచార కరమన్నారు. వాల్మీకి తెగ అల్లూరు జిల్లాలోని లక్షకు పై పడి ఉంటే కేవలం 547 మంది అని చెప్పడం హాస్యస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో బాబురావు నాయుడు రంపచోడవరం ఐటిడిఏపివోగా విధులు నిర్వహించి ఈ ప్రాంతంలో వాల్మీకి తెగఉందని తెలియదా అని ప్రశ్నించారు. అప్పట్లో వాల్మీకి ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురిచేశారని మా పై వివక్షత చూపుతూ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందకుండ అడ్డుపడ్డారని గుర్తు చేశారు. వాల్మీకి తెగను విస్మరిస్తే చూస్తూ ఊరుకోబోమని అప్పారావు హెచ్చరించారు.

అవగాహనలేని పిచ్చి రాతలు రాసి గిరిజనులకు తప్పు దోవ పట్టించవద్దని హెచ్చరించారు. బాబురావు నాయుడు రాసిన పుస్తకాన్ని వెనక్కి తీసుకొని అన్ని గిరిజనతెగలకు సమన్యాయం జరిగేలా సవరణ చేయాలని వాల్మీకి సంఘ జిల్లా సహాయ కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్ డిమాండ్ చేశారు. బాబురావు నాయుడు పై రాష్ట్ర కమిటీ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని కోరినట్లు తెలిపారు. ఆదివాసి వాల్మీకి రాష్ట్ర కమిటీ తీసుకునే నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పత్రిక ముఖంగా తెలియజేశారు.

# మెప్మా మహిళా గ్రూప్ సభ్యులకు మహిళా చట్టాలపై అవగాహన

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి**



**పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గల మెప్మా మహిళా గ్రూప్ సభ్యులకు మున్సిపల్ మెప్మా కార్యాలయం నందు చట్టాలపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి పాల్గొని మహిళలనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వారికి వచ్చే పథకాల గురించి, మహిళల అక్రమ రవాణా, బాల్య వివాహాలు మరియు ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంఘం నందు గల సర్వీసెస్కు సంబంధించిన మరియు మెప్మా మహిళా గ్రూప్ వారిచే నిర్వహించబడే వస్తు విక్రయాలకు సంబంధించిన స్టాల్స్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్కె.వల్లిబాబు, మరియు ఇతర బార్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్రెడ్డి, పెద్దాపురం సిఐ విజయ్శంకర్, ఎస్సై వి.మౌనిక, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి మరియు మండల న్యాయ సేవాధికార సంఘం నందు గల ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వలంటీర్స్, మెప్మా గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బూరుగుపల్లి శేషారావు





**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను జూలై 26వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బురుపల్లి శేషారావు అందజేశారు. పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన భావన వీర రాఘవులు గారి భార్య భాను కి ఇటీవలే శస్త్ర చికిత్స జరిగిన సందర్భంగా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శేషారావు అందజేశారు పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన యాతం శక్తిరాజు కుటుంబ సభ్యులకు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు, మల్లపూడి రాజేంద్రప్రసాద్, బూరుగుపల్లి రాజు, రంగనీడి కట్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ

**- ఆర్డీవో రాణి సుస్మిత**



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి 65 ఏళ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులకు నిత్యవసర సరుకులు వారి నివాసాల్లోనే అందజేయడం జరుగుతోందని కోవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. శనివారం గోపాలపురం గ్రామంలో ఎంపిడివో కార్యాలయం వద్ద ఉన్న మేరీ జెస్సీ బాయమ్మ (వయస్సు: 71) ఆమె నివాసం వద్దనే నిత్యవసర సరుకులు ఆర్డీవో సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, ఆగస్టు 1 నుండి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సి ఉన్నా, ప్రభుత్వం ఆదేశాల మేరకు ముందస్తుగా జూలై 26 నుండి 31 మధ్య వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అన్నదాతకు మేలు



– ఘనంగా అముజూరు సహకార సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**కె గంగవరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలోనే అన్నదాతలకు మేలు చేకూరనుందని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్ )ల ద్వారా అది సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. శనివారం కె గంగవరం మండలం అముజూరు సహకార పరపతి సంఘంకు ఎన్నికైన నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా పెంకె గోవిందరాజు, డైరెక్టర్లుగా నేమాని సత్యనారాయణ మూర్తి, ఏడిద గంగాధరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పిఏసిఎస్ ల పనితీరు రైతులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48 వేల 402 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి సహకార సంఘాలు దోహదపడతాయన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 80 శాతం మేర హామీలను నెరవేర్చామని ,పి ఎ సి ఎస్ ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన అముజూరు త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా నాయకులు పెంకె శ్రీనివాస బాబా, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, సీనియర్ నాయకులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, కె గంగవరం మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకె సాంబశివరావు, డీసీ యనమల గోపాలకృష్ణ, పలువురు కూటమి పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# 28న ఛలో ఐటీడీఏ రంపచోడవరం విజయవంతం చేయండి

– గిరిజన సంఘం పిలుపు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఈనెల 28న చలో ఐటిడిఏ రంపచోడవరం కార్యక్రమాన్ని గిరిజనులు విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు,మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబులు శనివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇటీవల రహదారులు నిర్మించాలంటూ గిరిజనులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముట్టడించిన నేపథ్యంలో వారం రోజుల్లో ఆయా గ్రామాల గిరిజనులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు హామీతో గిరిజనులు ఆందోళన విరమించారని లోతా రామారావు,కొండ్ల సూరిబాబులు అన్నారు. నెలరోజులు కావస్తున్న అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడంతో అమ్మిరేకుల,డి మల్లవరం,బొరుగుపల్లి,జడ్డంగి నుండి వనకరాయి, పాకవెల్లి,జెమ్మిసావిడి నుండి సింగంపల్లి, కింద్ర కాలనీ నుండి ముంజవరపాడు వెళ్లే గిరిజన గ్రామాల రహదార్లు పూర్తి స్థాయిలో నిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆయా గ్రామాల గిరిజనులతో రంపచోడవరం ఐటీడీఏ ఆవరణలో ఉన్న గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం వద్ద ధర్నా, ముట్టడి కార్యక్రమ చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని గిరిజనులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జిల్లాలో జూలై 27 నుంచి ఆగస్టు 1 వరకు డిపార్ట్మెంట్ పరీక్షలు

–డిఆర్ఓ టి.సీతారామ మూర్తి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో మే 2025 డిపార్ట్మెంట్ పరీక్షలు జూలై 27వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు 6 రోజుల పాటు నిర్వహించబడనున్నాయని డిఆర్ఓ టి. సీతారామ మూర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ సమావేశ మందిరంలో ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామ మూర్తి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్, రాజమహేంద్రవరంలో ఈ పరీక్షలకు సుమారు 3,771 మంది అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. పరీక్షలను ఆబ్జెక్టివ్ విధానాల్లో ఉ.10 నుంచి మ.12 వరకు, మ.3 నుంచి సా.5 వరకు, కన్వెన్షనల్ పరీక్షలు ఉ.10 నుంచి మ. 1 వరకు, మ3 నుంచి సా.6 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ప్రవేశాన్ని పరీక్ష ప్రారంభానికి గంట ముందు నుంచి అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయాలని తహసీల్దార్ అర్బన్, రాజమహేంద్రవరం వారికి ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులను, అభ్యర్థుల కోసం మెడికల్ క్యాంప్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. మౌలిక వసతులు, ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాల రవాణా భద్రతతో కూడిన విధంగా ఆయా శాఖల అధికారులు, కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు.

పోలీసు భద్రత విద్యార్థుల సంఖ్య ఆధారంగా పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎం. బాబర్, సెక్షన్ ఆఫీసర్ సిహెచ్. యోగేశ్వరరావు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీటి తీరువా పన్నుల వసూళ్ళపై తహశీల్దార్ సమీక్ష



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ, మండలంలోని నీటి తీరువా పన్నుల వసూళ్ళపై తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి వీఆర్వోలతో సమీక్షించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి వీఆర్వోలతో నీటి తీరువా పన్నుల వసూళ్ళ లక్ష్య సాధనలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే సిఆర్సి కార్డుల ప్రగతిపై సమీక్షించడం జరిగింది. మండలంలో కొత్తగా పెట్టుకున్న ఇంటి ధరఖాస్తుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పీ4 కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్క ఉద్యోగి 15 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ టి.కాంతారావు, సీనియర్ అసిస్టెంట్ రమణ, వీఆర్వోలు వాకాడ శ్రీనివాస్, సునీత, అక్షయ్, ప్రసాద్, అప్పారావు, వెంకటలక్ష్మీ, కిరణ్, హర్ష, వీర్రాజు, వెంకటేశ్వరరావు, సులోచనరాణి, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,04,420/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.56,716/–లు, కేశఖండన ద్వారా రూ.6,520/–, తులాభారం ద్వారా రూ.400/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.20,805/– మొత్తం రూ.1,88,861/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ,ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 29వ తేదిన ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్పర్సన్ బొద్దు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

# "మార్గదర్శిగా ముందుకు రండి- బంగారు కుటుంబాల నిర్మాణంలో భాగస్వాములు కండి"

**- క్షేత్ర స్థాయిలో మార్గదర్శకుల గుర్తింపు వేగవంతం చెయ్యాలి**

**- నియోజక వర్గ హెడ్ క్వార్టర్ తహసిల్దార్, ఎంపిడివోలతో శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్ష**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఆర్థిక సమానత్వం సాధన లక్ష్యంగా ప్రజలు, ప్రభుత్వం , ప్రవేటు భాగస్వామ్యంతో పి-4 "మార్గదర్శి - బంగారు కుటుంబాలు" కార్యక్రమం చేపట్టడం జరిగిందని , ఆ దిశలో జిల్లా పరిధిలో మార్గదర్శుల గుర్తింపు వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి , బంగారు కుటుంబాలుగా ఎదగాలంటే వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం, మనోధైర్యం కలిగించేలా ప్రోత్సహించడం అవసరం అన్నారు. జీవితంలో ఎదగాలంటే తోడు నిలిచే వారు అవసరం అన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలలో ఉన్న అధికారులు నిష్ఠతో పనిచేసి, మార్గదర్శుల గుర్తింపు, కుటుంబాల ఎంపిక, క్షేత్ర స్థాయిలో వేగవంతంగా జరగేలా నియోజక వర్గ స్థాయిలో ఉన్న ఇతర అధికారులతో సమన్వయం, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయాలని సూచించారు. అసెంబ్లీ ప్రధాన కేంద్రాల తహసీల్దార్లతో %ూ%.4 సర్వే ఆధారంగా మార్గదర్శుల దత్తతకు తగిన కుటుంబాలను గుర్తించి, ఫీల్డ్ స్థాయిలో మరింత స్పష్టంగా పనిచేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో , ప్రతి మండలంలో పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, ఉద్యోగులు, ఐటీ నిపుణులు, ప్రముఖులను గుర్తించి, మార్గదర్శుల సామర్థ్యానికి అనుగుణంగా వారికి బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయాలన్నారు. ఒక మార్గదర్శి కనీసం ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకొని ఆ కుటుంబం యొక్క భవిష్యత్తుకు వెలుగు చూపడంలో భాగస్వాములవ్వడం పి 4 యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఆర్థిక అసమానతలు లేని సామాజిక దృక్పథంతో బంగారు కుటుంబాల నిర్మాణానికి మార్గదర్శులు తోడుగా నిలవాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం, వాటిని సఫలీకృతం అయ్యే విధంగా కలిసి అడుగులు వేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత, తహశీల్దార్లు , ఎంపిడివో లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ప్రగతి అవగాహన





పెరవలి,మేజర్‌న్యూస్ : పెరవలి ఐసిడిసి ప్రాజెక్టు పరిధిలో కానూరు, కాకరపర్రు, ఉసులుమర్రు గ్రామాలలో జూలై 26వ తేదీ శనివారం ప్రీ స్కూల్ ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న పిల్లల ప్రగతి వారి తల్లులకు తెలియ జేశారు. నాలుగో శనివారం అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నటు వంటి బుక్స్ గురించి, అంగన్వాడి సెంటర్లలో చేసే ఆక్టివిటీస్ గురించి తల్లులకి వివరించడం జరిగింది. రోజు చెప్పేవి పిల్లలతో చేయించామని సూపర్వైజర్ కే సరోజినీ మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె కృష్ణవేణి, పి.సత్యవతి, బి.సత్యవేణి, కట్టుంగ శ్రీ దుర్గ తో పాటు అంగన్వాడి ఆయాలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## గోదావరి జిల్లాల రైతుల ఆరాధ్యదైవం సర్ ఆర్థర్ కాటన్

**- సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బూరుగుపల్లి శేషారావు**





**పెరవలి, మేజర్ న్యూస్ :** నడుపల్లి సచివాలయం పరిధిలో నడుపల్లి కోట గ్రామంలో సర్ అర్థర్ కాటన్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడద వోలు తెదేపా ఇంచార్జ్ చైర్మన్ బూరుగుపల్లి శేషరావు జూలై 26వ తేదీ శనివారం ప్రారంభిం చారు, ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ గోదావరి జిల్లాల రైతులకు ఆరాధ్యదైవం సర్ ఆర్థర్ కాటన్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వేలివెన్ను నీటి సంఘం అధ్యక్షులు బూరుగుపల్లి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బీర సత్యవేణిరాజు, వార్డుమెంబరు ఈడుపుగంటి నారాయణ,విగ్రహదాత సత్తపండు వివిధ గ్రామాల సర్పంచులు, టీడీపీ పార్టీ అధక్షలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



కాకినాడ, మేజర్‌న్యూస్ : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ అధ్యక్షులు యాళ్ళ రత్నరావు అధ్యక్షతన శనివారం స్థానిక జిల్లాపరిషత్ వద్ద ఉన్న అమరవీర స్తుపం దగ్గర కార్గిల్ విజయ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శరవణ క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నరావు పూలతో నివాళులు అర్పిస్తూ, 1999లో కార్గిల్ పర్వతాలలో, భారత సైనికులు అసాధ్యాన్ని సాధ్యం చేశారు. వారి ధైర్యం, పట్టుదల, మరియు దేశభక్తి కారణంగా మనం ఈ రోజు గర్వంగా శ్వాసించగలుగుతున్నాం. వాళ్ళు తమ ప్రాణాలను త్యాగం చేశారు కానీ మన దేశ పరిమాణం ఒక్క అడుగు కూడా వెనక్కి పెట్టలేదు అని అన్నారు.

ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా అలయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ దొడ్డి వీరేంద్ర పాల్గొని నివాళులు అర్పించారు కార్గిల్ యుద్ధ సమయంలో దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన సైనికులను స్మరించుకోవాడం మన అందరి బాధ్యత అని వారి అత్యున్నత త్యాగం మరియు అచంచలమైన ధైర్యాన్ని ప్రతిబింబిస్తూ సభను ఉద్దేశించి ప్రసంగించారు, అలై. దిలీప్ కుమార్ సదనాని మాటలాడుతూ మన సైనికులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం మరియు సాధ్యమైన విధంగా దేశానికి సేవచేయడానికి యువతను ప్రోత్సహిం చడం యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు మన అమరవీరుల జ్ఞాపకార్థం గౌరవిస్తానని మరియు సమాజం మరియు దేశం యొక్క అభివృద్ధి కోసం పని చేస్తూనే ఉంటామని ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొని పూలతో నివాళులు అర్పించారు. అలై. యాదవిలి మురళీధర్, అలై. మలాది మనోహర్, అలై. మలాది ఈశ్వరి, అలై. కేదారిశెట్టి శ్రీదేవి, అలై. సేతు మాధవరావు, క్లబ్ సెక్రటరీ అలై. దూలుపూడి రామకృష్ణ, క్లబ్ కోశాధికారి అలై. డమ్మీశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హీరో రవితేజని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** సినీ హీరో మాస్ మహారాజ్ రవితేజ తండ్రి రాజగోపాల్ రాజ్ ఇటీవల స్వర్గస్తులవడంతో ఈరోజు హైదరాబాదులో రవితేజ నివాసంలో జరిగిన రాజగోపాల్ రాజు దశదిన కార్యక్రమానికి హాజరై రవితేజను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. పరామర్శించిన వారిలో సురేష్ రాజు, బాబు, మాదారపు వీరబాబు,పాముల చంటి ఇతరులు పాల్గొన్నారు.

# తాగుడుకు వ్యతిరేకంగా ఎక్సైజ్ శాఖ అవగాహన సదస్సు




కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం ఇండస్ట్రియల్ పార్క్‌లో గల యూనివర్సల్ బయో ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ నందు శనివారం కాకినాడ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారులచే మద్యం తాగుడుకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామలపై ఏర్పాటు చేసిన కేర్ జిల్లా కమిటీ మరియు కాకినాడ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో, తక్కువ కాలంలో ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావాలు చూపించే మద్యం తాగడంపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు మరియు డి ఎడిషన్ సెంటర్, నవోదయ వారు నాటుసారే నిర్మూల కార్యక్రమంను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్, కాకినాడ ఎం.కృష్ణకుమారి, కాకినాడ నార్త్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.రామమోహనరావు, ఎస్సైలు వరహాలు, ఎం.డి.అలీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యచెరువు కాలనీలో... రేషన్ షాపులు ప్రారంభం

**- 2 రేషన్ షాపులు ప్రారంభించిన పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువులో కాలనీలో రెండు రేషన్ దుకాణాలను పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ షాపులు కాలనీలో ప్రారంభించడంతో... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చిత్రపటాలకు జగ్గయ్య చెరువు కాలనీవాసులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... సుమారు రూ. 2 కోట్ల 40 లక్షల పనులు జగ్గు చెరువు కాలనీలో మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, కౌన్సిలర్ కావడా పోశయ్య, బండి రవి, గాది కోటేశ్వరరావు, జిలకర దొరబాబు, సూరవరపు బాలు, పోలిశెట్టి శేఖర్, గౌతు రాజా, బాలెం సతీష్, సురవరపు సురేష్, జోగా వెంకటరమణ, చెల్లుబోని సతీష్, నాగేశ్వరరావు బొజ్జ మాణిక్యాలరావు, తేజ, అహ్మద్ ఎండి, భాను, కుక్కల నాగమణి, బొజ్జ లోవరాజు, కొత్తం సుందర్, పెద్దకాపు లచ్చబాబు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సముద్ర నాచు మొక్కలు పెంపకంపై శిక్షణ కార్యక్రమం



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మత్స్యశాఖ ఆధ్వర్యంలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ వారి సహకారంతో యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ మరియు తొండంగి మండలం గోర్సపాలెంకు చెందిన 60 మంది మత్స్యకారులకు సముద్ర నాచు మొక్కలు పెంపకంపై డిమాన్స్ట్రేషన్ మరియు శిక్షణా కార్యక్రమం శనివారం ఉప్పాడలోని సురక్ష ప్యాలస్ నందు నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, ప్రిన్సిపాల్ ఎస్.ఐ.ఎఫ్.టి., కాకినాడ డా. ఎస్.అంజలి, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు కె.కరుణాకరరావు మరియు లావణ్య, జిసిఎఫ్ జిల్లా కోఆర్డినేషన్ అసోసియేట్ హర్ష, ఉప్పాడ మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కె.రామకృష్ణ, తుని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు, స్థ్రానిక పెద్దలు జ్యోతుల శ్రీనివాస్, గోదావరి డెల్టా చైర్మన్ ఎం.సునీల్ కుమార్, ఎఎంసి డైరెక్టర్ వాకపల్లి సూర్యప్రకాష్, తెలగంశెట్టి వేంకటేశ్వర్ రావు, చెల్లుబోయిన సతీష్, వంకా కొండబాబు, వాడ్రేవు ధనబాబు. బాపన్నదొర. గంటా విజయకుమార్ మొదలైనవారు పాల్గొన్నారు. ఈ శిక్షణ అనంతరం శిక్షణకు హాజరైన 60 మందికి కార్పోరేట్ సామాజిక భద్రతా పథకం ద్వారా దివిస్ లేబరేటరీస్ వారి నుండి రూ.4.80 లక్షల సహకారంతో రాఫ్ట్లను ఏర్పాటు చేయుట, అలాగే వీటి నుండి తయారైన నాచును ఎండబెట్టుటకు సోలార్ డ్రైయర్లను ఉపయోగించుట తద్వారా నాణ్యమైన సముద్ర నాచును ఉత్పత్తి చేసి మార్కెట్ చేయుట లక్ష్యంగా కలదు. ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన లాభాలను ఈ శిక్షణకు హాజరైనటువంటి లబ్ధిదారులకు చెందే విధంగా వారిని ఎఫ్ఎఫ్‌పివో లుగా తయారుచేసి, వారిని మరింత బలోపేతం చేయడం జరుగుతుంది. సముద్ర నాచు మొక్కల పెంపకం ద్వారా ఒక్కొక్కరికి సంవత్సరానికి సుమారు రూ.10,000 వరకు అదనపు ఆదాయం చేకూర్చే విధంగా ప్రణాళికలు వేసుకోవడం జరిగినది. ప్రస్తుతం మార్కెట్లో సముద్ర నాచు కేజీకు 20 నుండి 25 రూపాయల ధర పలుకుతుందని జిల్లామత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉప్పాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో అందించే ప్రభుత్వం అందించే వివిధ పథకాలు ప్రోత్సాహకాలు మత్స్యకారులు అందరూ ఉపయోగిం చుకొనివారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపరుచుకోవాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉప్పాడ తీర ప్రాంతం కోతకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చారని మరియు ఉప్పాడ లోని కోనపపేటలో 1.20 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు చేపట్టారని తెలిపారు. అనంతరం ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.ఐ.ఎఫ్.టి., కాకినాడ డా.ఎస్.అంజలి మాట్లాడుతూ సముద్ర నాచు యొక్క ఉపయోగాలు, వాటిలో ఉండే పోషక విలువలను గురించి వివరించారు మరియు ఈ శిక్షణకు హాజరైనవారికి తమ సంస్థ నుండి సాంకేతిక నైపుణ్యాలకు సంబంధించిన సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందించి తమ సహకారంఅందించడం జరుగుతుందని తెలియజేశారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్




అమలాపురం,మేజర్‌న్యూస్ : పట్టణం గడియార స్తంభం వద్ద భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మండల సభ్యులు, మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజీవేమా పాల్గొని, ఆయన మాట్లాడుతూ సరిహద్దులు దాటి చొరబడిన పాకిస్థాన్ సైన్యాన్ని వీరోచితంగా తరిమికొట్టి విజయ పతాకాన్ని ఎగరేసిన ఆ మహాసమరాన్ని స్మరించుకుంటూ, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులు అర్పించి వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమేల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, చిలకమర్రి కస్తూరి, అడపా శ్రీనివాసరావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, మాజీ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్, అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు బొంతు శివాజీ, రూరల్ మండలం కార్యదర్శి పేరూరి వెంకటేశ్వరరావు, రూరల్ మండలం కోశాధికారి తటవర్తి వెంకటసుబ్బారావు, అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకట సుబ్బరాజు, పి.గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి కోటే శివాజీ, సీనియర్ నాయకులు కర్రి తాతారావు, సీనియర్ నాయకులు చెరుకూరి గోపాలకృష్ణ, అయ్యల భాస్కరరావు, అరిగెల బాబి, చిలకమర్రి సాగర్, షేక్ సాదిక్, బండి శ్రీనివాస్, సోరపల్లి పద్మిని కుమార్, అయ్యగారి కృష్ణ సుందర్, బచ్చు ప్రభాకర్, పావులూరి వెంకట్, మోర్త భాస్కరరావు, పేరా బత్తుల సుబ్బారావు, కొండేటి జయలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోగులకు మంచి వైద్య సేవలు అందించాలి





**– మండల సమావేశంలో ఎంపీపీ శ్రీదేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభు ఏరియా ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షులు బంధం శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం రంపచోడవరం మండల అధ్యక్షులు బంధం శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి మాట్లాడుతూ ఏజెన్సీ మారుమూల గ్రామాల నుండి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు ఏరియా ఆసుపత్రిలో అందించాలన్నారు. రంపచోడవరం మండలంలో భూమి సమస్యలు, వివిధ రకాల సర్టిఫికెట్ల సమస్యలు రెవిన్యూ శాఖ ద్వారా పరిష్కరించాలన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి క్వాలిటీ విద్య అందించాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం పక్కగా అమలు చేయాలని ఆమె అన్నారు. మండలంలో త్రాగునీటి సమస్యలు ఎక్కడున్నా వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి గతంలోని సమస్యల పరిష్కారానికి సంబంధించిన వివరాలతో వివిధ శాఖల అధికారులు రావాలన్నారు. రంపచోడవరం జడ్పిటిసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే మండలంలో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఆహారపదార్థాలు అందజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పండా కుమారి, ఎంపీటీసీ సభ్యులు ఉలవల లక్ష్మి, కుంజం వంశీ, తుర్రం వెంకటేశ్వర్లు, పండమ్మ, కోఆప్షన్‌సభ్యులు షేక్‌ఖాజావలి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజుబాబు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి రామ తులసి,ఎంపీడీవో ఆఫీస్‌ఏవో పి.జయంతి, డిప్యూటీ తాసిల్దార్ జిలానీ, ఉపాధి హామీ పథకం ఏపిడి బి.సత్యనారాయణ, మం డల వ్యవసాయ శాఖ అధికారి,ఏపిఎం జి.కిషోర్, విశ్వనాథం, పంచా యతీరాజ్ డిఇ పి.వెంకటరమణ, ఏఈలు శ్రీనివాసరావు, వంశీ, సర్పం చులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ్ గుర్తింపు కార్డులను 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి పంపిణీ చేశారు. పిఠాపురం స్థానిక కోర్టుల ఆవరణలో అసంఘటిత కార్మికులకు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో... ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. అసంఘటిత కార్మికులుగా నమోదు చేయించుకున్న వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు కార్డు వల్ల జరుగు ఉపయోగాలు, భీమా రక్షణ, ఆర్థిక భరోసా తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం బాబు, లేబర్ ఆఫీసర్ సతీష్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, జిల్లా కోర్టు ఏపీపీ బత్తిన లక్ష్మణ దొర, న్యాయవాదులు ఎస్ఎం అలీ, కొంజర్ల అప్పారావు, రమేష్ బాబు, సత్యవేణి, కొంగు నూకరాజు తదితర కార్మికులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ డిసిసి బ్యాంకులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల డిసిసిబి బ్యాంక్ మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, స్టాఫ్ అసిస్టెంట్‌లతో మూడు విడతలుగా సమావేశాలు నిర్వహించారు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు. శనివారం కాకినాడ డీసీసీబీ బ్యాంక్ వద్ద నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన ఇంట్లో పని ఎంత బాధ్యతగా పని చేస్తామో అదే విధంగా బ్యాంక్ సమయంలో పనిచెయ్యాలి అని, ప్రతి మేనేజర్ రైతుల ద్వారా మరియు ఖాతాదారులు ద్వారా పెట్టుబడులు పెట్టె విధంగా మాట్లాడాలి అని తెలిపారు. బ్యాంక్‌లో లోన్ తీసుకున్న ప్రతి ఒక్కరి దగ్గర త్వరతగతిన రికవరిలు చెయ్యాలి అని తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరు మీ ఉద్యోగాన్ని బాధ్యతగా చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ సీఈఓ పీ.ప్రవీణ్ కుమార్, ఏ.జి.ఎం. శ్రీధర్, ఉమ్మడి జిల్లాలు ఏ.జి.ఎం., చీఫ్ మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్ పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, రైల్వే స్టేషన్లో చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ వారి అధ్యర్యంలో శనివారం స్టేషన్ ఆర్.పి.ఎఫ్ మరియు జిల్లా క్రాఫ్ కోఆర్డినేటర్ బి.కుమారి, బి.రాజకుమార్ ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్స్‌ను సామర్లకోట, అన్నవరం స్టేషన్లో అతికించటం మరియు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గురించి రాజకుమార్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు రైల్వేస్టేషన్లో ప్రత్యేక తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది, రత్నచల్ రైళ్లలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. ప్రయాణికులకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పించడం జరిగింది. ఆర్.పి.ఎఫ్. ఫోర్సు ద్వారా రాజమహేంద్రవరం నుండి అన్నవరం రైల్వే స్టేషన్ వరకు పలు రైళ్ళలో ప్రత్యేక రెస్క్యూను నిర్వహించడం జరిగింది. టోల్ ఫ్రి 139, 1098, 100 కాల్ చేయమని చెప్పటం జరిగింది కార్యక్రమంలో ఆర్.పి.ఎఫ్ ఏ.ఎస్.ఐ మరియు జి.ఆర్.పి స్టాఫ్, జిల్లా చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) కోఆర్డినేటర్ బి.కుమారి, బి.రాజకుమార్, ప్రియాంక, లక్ష్మి, లిల్లి మరియు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన మద్యం దుకాణాలు ద్వారానే మద్యం విక్రయాలు నిర్వహించాలి



**– బెల్టు షాపులకు ఆస్కారం లేకుండా ఎక్సైజ్ సిబ్బంది చర్యలు చేపట్టాలి**

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన లైసెన్సులు జారీ చేసి మద్యం దుకాణాలు ద్వారానే మ ద్యం విక్రయాలు నిర్వహించాలని, బెల్టు షాపులకు ఏ విధమైన ఆస్కారం లేకుండా ఎక్సైజ్ సిబ్బంది పటిష్ట పర్య వేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో మద్యం విక్రయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆరు సర్కిల్లో 146 మద్యం షాపులు పది బార్లు ఒక టూరిజం రెస్టారెంట్ బార్ ఉన్నాయన్నారు. సమయపాలపాటించడంతోపాటు అక్రమ మద్యం కల్తీ మద్యం విక్రయాలు రవాణాలు జరగకుండా నిరోధించాలన్నారు. మాదక ద్రవ్యాలు ఆల్కహాల్ కలిగిన మందులకు సంబంధించిన చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణాను నిరోధించి, అక్రమ మాదక ద్రవ్యాల రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం నాటుసారా తయారీదారులపై ప్రత్యేక దృష్టి సారించి నియం త్రణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. షాపు వద్ద కొనుగోలు చేసి నేరుగా తీసుకుని చర్యలు తీసు కోవాలని చుట్టుపక్కల ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. మద్యం అమ్మకాలకు అవసరమైన లైసెన్సులను జారీ చేస్తూ మద్యం దుకాణాలు లైసెన్సు షరతులను నిబంధనలను పాటిస్తున్నాయో లేదో తరచుగా తనిఖీలు చేపట్టాలన్నారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే పన్నులను వసూలు చేస్తూ కల్తీమద్యం, అక్రమ మద్యం రవాణా అమ్మకాలను పూర్తిగా అరికట్టాలన్నారు. మద్యం అమ్మకాల సమయాలు, ధరలు, విక్రయ పద్ధతులు వంటి వాటిని పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మకుండా చూడాలన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సున్నితమైన ప్రాంతాలకు దగ్గరలో మద్యం దుకాణాలు ఉండకూడదనే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విజిలెన్స్ అండ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. నవోదయం 2.0 కార్యాచరణను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. కొమరగిరి పట్టణంలో ఇటీవల లూజ్ మద్యం విక్రయాలపై ఒక కేసును నమోదు చేసి విచారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఒక స్క్వాడ్ ఇన్స్పెక్టర్, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఏలేరు రిజర్వాయర్‌లోకి నీరు విడుదల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం వద్ద గల పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం స్టేజ్-2 నుంచి ఏలేరు రిజర్వాయర్‌లోకి ఈనెల 25న నీటిని విడుదల చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం స్టేజ్-2 నుంచి ఏలేరు రిజర్వాయర్ లోకి ఆగస్టు మొదటి వారంలో నీటిని విడుదల చేయవలసి ఉండగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పిఠాపురంలోని రైతులు సమస్యలు, ఏలేరు రిజర్వాయర్‌లో నీటి పరిస్థితి, వర్షాభవ పరిస్థితులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి వివరించడం జరిగింది. దీనికి అనుగుణంగా జూలై 25న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఏలేరు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయడం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల నుంచి ఏలేరు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారన్నారు.

ఈ నీటి విడుదలతో ఏలేరు శివారు భూములకు నీరు వెళ్లే అవకాశం ఉంటుందని, రైతులకు ఇక సాగునీటికి ఇబ్బంది ఉండదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. నీటి విడుదల సమయాలను బట్టి రైతులు ఖరీఫ్-2025 పంటను సాగు చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రైతులకు సూచించారు.

# భారత వీరజవాన్ల త్యాగం మరువలేనిది



**– డాక్టర్ అడ్డాల సత్యనారాయణ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భరతమాత తలపై మెరిసే మంచు కిరీటమైన కాశ్మీర్ కోసం కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో గులాబిలై వికసించిన అమర వీర జవాన్లకు నివాళులు అర్పించే కార్గిల్ విజయ్ దివస్ ను కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో నిర్విహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. అందరూ భరతమాత చిత్రపటానికి పూలమాలలు అర్పించారు.

కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్ విజయానికి 26 వసంతాలు అయ్యాయని, 1999వ సంవత్సరంలో కాశ్మీర్లోని సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి పాకిస్థాన్ ప్రయత్నించగా ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుందని. ఆపరేషన్ విజయ్ గా పిలువబడి 60 రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో ఎంతోమంది వీరజవాన్లను కోల్పోయినామని, నియంత్రణ రేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం,భారతీయవాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుని, ఇదేరోజున విజయం సాధించామని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ భారత వీర జవాన్ల త్యాగం మరువలేనిదని, మీత్యాగం వృధాకాదని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించి, భారత్ మాతా కి జై, జై జవాన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అచ్చారావు సేవల మరవలేము

**– కొల్లిబోయిన అచ్చారావుకి నివాళులు అర్పించిన మాజీ ఉప సర్పంచ్ సలాది**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** వలస పాకాల మాజీ సర్పంచ్ కొల్లుబోయిన అచ్చారావు సేవల మరవలేము అని జనసేన నాయకులు, హైకోర్టు న్యాయవాది మాజీ ఉప సర్పంచ్ సలాది శ్రీనివాస్ బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో అచ్చారావు మృతి చెందాగా, శనివారం సింహాద్రి నగర్‌లో కొల్లిబోయిన అచ్చారావు కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభ లోమాజీ ఉప సర్పంచ్ సలాది శ్రీనివాస్ బాబు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి మాట్లాడుతూ ఆనాడు ఆయన వలస పాకల పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఆయన హయాంలోనే నేను ఉప సర్పంచ్ గా పదవి చేపట్టడం జరిగిందని అప్పటి ఎమ్మెల్యే బుల్లబ్బాయి రెడ్డి పరిపాలనలో ఉత్తమ పంచాయతీగా వలసపాకల గ్రామపం చాయతీకి అవార్డు రావడానికి జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు గ్రామంలో సిసి రోడ్లు, బీసీ కాలనీ, సుందరయ్య కాలనీలో సుమారు 300 మందికి ఇళ్ల పట్టాలు మా హయాంలో ఇచ్చామన్నారు. బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన అచ్చారావు ఎప్పుడు నిరాడంబ రంగా సౌమ్యంగా ఉంటూ అందర్నీ గౌరవించేవారని అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని, ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## ఆత్రేయపురంలో సంబరాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆత్రేయపురం గ్రామంలో స్థానిక క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. స్థానిక హనుమాన్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాణాసంచా కాల్పులు జరిపి మిఠాయిలు పంచిపెట్టారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు ఎంతో మితభాషిగా సౌమ్యుడిగా పేరొంది అందరి మన్ననలు చూరగున్నారన్నారు. అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులు అవటానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పి.ఎస్.రాజు, గాదిరాజు ప్రసాదరాజు, ముదునూరి మహాలక్ష్మి రాజు, సత్యనారాయణ రాజు, చంటి రాజు, సోమరాజు, ఇందుకూరి సీతారామరాజు, దండు సత్యనారాయణ రాజు, చంపాటి ధర్మరాజు, అల్లూరి యలమర్తి శ్రీనివాస్ జమిందార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా శ్రీ స్వామివారి ఆవిర్భావ దినోత్సవం





**అన్నవరం,మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న శ్రీ సత్యదేవా జూని యర్ కళాశాలలో శ్రీ వీర వెంకట సత్యన్నారాయణ స్వామి వారి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత స్వామివారి పటానికి పూలమాలలతో అలంకరించి భక్తి శ్రద్దలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ అయిన గంటసాల వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులలో భక్తి శ్రద్ధలు చాలా అవసరం అని, స్వామివారి కళాశాలలో స్వామివారి నీడలో ఆయన ఆశీస్సులతో విద్యను అభ్యశించడం చాలా అదృష్టంగా భావించి శ్రద్దగా, అందరూ క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు. స్థానిక కళాశాల ఉపాధ్యా యులు అయిన సుంకర వరప్రసాద్ స్వామివారి ఆవిర్భవ చరి త్ర,దేవాలయం విశిష్టతను తెలియ జెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.సూరిబాబు, సత్యనారాయణ, గోవిం ద్, కొండబాబు, ఇతర అధ్యాపకులుసిబ్బంది, పాల్గొన్నారు.